నగరంలో-నేడు

- బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడిని ఖండిద్దాం.. హిందువులకు బాసటగా నిలబడుదాం.. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మధ్యాహ్నం ఒంటి గంటకు సమావేశం
- వయనాడ్ - ఉత్తరాఖండ్ - హెచ్‌పీ - హైదరాబాద్‌లో ప్రకృతి విపత్తులు..? మ్యాన్‌మేడ్ ఫెల్యూయర్స్..? అనే అంశాలపై జనవిజ్ఞాన వేదిక స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రౌండ్‌టేబుల్ సమావేశం
- తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, జువెనైల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో హైకోర్టు సీ బ్లాక్ ఆవరణలో ఉదయం 10 గంటలకు హ్యాండ్లూమ్ ఆర్టికల్స్ స్టాల్స్ ప్రారంభించనున్న హైకోర్టు జస్టిస్ సుజయ్ పాల్, తదితరులు



సమావేశంలో మాట్లాడుతున్న టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూకీ

ప్రమాదకర కేబుళ్లను తొలగించండి

- గుట్టలుగా ఉన్న కేబుల్స్‌తో వంగిపోతున్న స్తంభాలు
- టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూకీ

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో ప్రధాన రహదారుల పక్కన విద్యుత్ స్తంభాలపై ప్రమాదకరంగా గుట్టలుగా ఉన్న కేబుళ్లను వారంలో, ఇతర రహదారుల్లో ఉన్న వాటిని రెండు వారాల్లో తొలగించాలని కేబుల్ ఆపరేటర్లను దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ ముషారఫ్ ఫరూకీ ఆదేశించారు. ఖైరతాబాద్‌లోని టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో బుధవారం కేబుల్ ఆపరేటర్స్, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ సంస్థల ప్రతినిధులు, కేబుల్ అసోసియేషన్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ స్తంభాలపై నిబంధనల ప్రకారం కేబుళ్ల ఏర్పాటు చేసుకోవాలని ఆపరేటర్లకు సూచించారు. కరెంట్ స్తంభాలపై సామర్థ్యానికి మించి కేబుల్స్, తీగల బండిల్స్, పలు రకాల టెలీకాం పరికరాలను వేలాడదీయడంతో స్తంభాలు వంగిపోతున్నాయన్నారు. కేబుల్స్ చిందరవందరగా రోడ్లపైకి వేలాడుతూ పుట్‌పాత్‌లపై పడుతుండటంతో పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. సెక్షన్ల వారీగా పనిచేయని కేబుళ్లను తొలగించేందుకు క్షేత్రస్థాయి అధికారులతో కేబుల్ ఆపరేటర్స్, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లతో సమావేశాలు నిర్వహించి తీగలు తొలగించే దిశగా చర్యలు తీసుకోవాలని సీఎండీ ఉన్నతాధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డైరెక్టర్ కె.రాములు, సుధారాణి, జోనల్ చీఫ్ ఇంజనీర్లు కె.సాయిబాబా, నరసింహస్వామి, వి.ఆనంద్, బిక్షపతి, సీజీఎం నారాయణ, కేబుల్ సంఘాల నాయకులు, ఇంటర్నెట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి

కవితా పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

బర్కత్‌పుర, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు అల్వాల బాల్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా జాతీయ స్థాయి కవితా పోటీల నిర్వహణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నవభారత నిర్మాణ సంఘం అధ్యక్షుడు సూరేపల్లి రవికుమార్ తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు వివిధ రాష్ట్రాలలో ఉన్న తెలుగు ప్రజలు ఈ కవితా పోటీలలో పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు. ఈ పోటీలకు పంపించే కవిత 20 నుంచి 25 వరసలు మాత్రమే ఉండాలని, తుది నిర్ణయం న్యాయనిర్ణేతలదేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కవితా పోటీలలో విజేతలకు ప్రథమ బహుమతి రూ.2,116, ద్వితీయ బహుమతి రూ.1,616, తృతీయ బహుమతి రూ.1,116, ప్రోత్సాహక బహుమతుల కింద రూ.516 నగదు ప్రదానం చేయనున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ కవితలను ఈ నెల 20వ తేదీలోపు వాట్సాప్ నంబర్ 6303732862కు పంపించాలని పేర్కొన్నారు.

10, 11 తేదీల్లో జేఎన్‌టీయూ క్యాంపస్‌లో

మెగా జాబ్‌మేళా

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్, జేఎన్‌టీయూ, నిపుణ హ్యూమన్ డెవలప్‌మెంట్ సొసైటీ, హెచ్ఆర్ కో ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు పరావస్తు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. జేఎన్‌టీయూ క్యాంపస్‌లో ఈనెల 10, 11 తేదీల్లో నిర్వహించే ఈ జాబ్ మేళాలో ఐటీ, ఫార్మా, ఐటీఈఎస్, మేనేజ్‌మెంట్, బ్యాంకింగ్, ఎఫ్ఎంసీజీ, రిటైల్ రంగాలకు చెందిన 100కు పైగా సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయని అన్నారు. ఈ జాబ్‌మేళాలో 10 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చే అవకాశముందన్నారు. కనీసం 10వ తరగతి నుంచి డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారు ఇందులో ఉచితంగా పాల్గొనవచ్చని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.

పిల్లల పోషకాహారంలో మార్పులు అవసరం

- యూనిసెఫ్ ప్రతినిధి డాక్టర్ జెలాలెమ్ టాఫెసర్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): రెండేళ్లలోపు చిన్నారులకు అందించే పోషకాహార పద్ధతుల్లో మరిన్ని మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని యూనిసెఫ్ ప్రతినిధి డాక్టర్ జెలాలెమ్ టాఫెసర్ అన్నారు. యూనిసెఫ్, సీఎస్‌బీసీ(సెంటర్ ఫర్ సోషల్ అండ్ బిహేవిరియల్ చేంజ్) సంయుక్తంగా హెచ్‌సీయూలో బుధవారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. చిన్నారులకు మంచి పోషకాహారాన్ని అలవాటు చేయడం, వారి జుట్టు దువ్వడం, స్నానం చేయడం వంటి ప్రవర్తనల్లో చేయాల్సిన మార్పులను రూపకల్పన చేసేందుకు ఈ వర్క్‌షాప్ ఎంతగానో దోహదపడిందని అన్నారు. వర్క్‌షాప్‌లో యూనిసెఫ్ ప్రతినిధులతో పాటు తెలంగాణ రాష్ట్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ అధికారులు, పోషకాహార నిపుణులు, క్షేత్ర పరిశోధకులు పాల్గొని పరిపూర్ణమైన ఆహార పద్ధతులను ప్రోత్సహించడానికి వ్యూహాలను రూపొందించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఆదిలాబాద్, కామారెడ్డి, గద్వాల జిల్లాల్లో చేసిన క్షేత్ర పరిశోధనల్లో వెలుగుచూసిన అంశాలపై విస్తృతంగా చర్చించామని ఆయన తెలిపారు. వర్క్‌షాప్‌లో ప్రొఫెసర్ వాసుకి బెలవాడి, ఉషా రామన్, డాక్టర్ రవికాంత్, ఆదిత్య లోమాస్ సీమా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

20 ఏళ్లకే దారిదోపిడీలు, రౌడీషీట్

- ఐదుగురి అరెస్టు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): 20 ఏళ్లకే దొంగతనాలు, దారిదోపిడీలకు పాల్పడుతూ.. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఓ రౌడీషీటర్ సహా.. ఐదుగురిని సౌత్‌వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, కల్లుంపురా పోలీసులు కలిసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుదీంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. కామాటిపురాకు చెందిన చౌకత్ ఆకాశ్ 20 ఏళ్లకే హత్యకేసు, దారిదోపిడీ కేసులో అరెస్టయ్యాడు. దాంతో అతనిపై రౌడీషీట్ నమోదైంది. ఆ తర్వాత మరో నలుగురు స్నేహితులు పర్వా విశాల్‌సింగ్, బిరదారా కిషన్‌రావు రోహిత్, సకత్ జితేందర్, గున్నాల ప్రదీప్‌తో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. వారంతా 20 ఏళ్ల యువకులే. నగరంలో అర్ధరాత్రి తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి కత్తులతో బెదిరించి దారిదోపిడీలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో అర్ధరాత్రి స్నేహితునితో కలిసి వెళ్తున్న డెలివరీ బాయ్‌ని అడ్డగించి కత్తులతో బెదిరించి, గాయపరిచి వారి నుంచి సెల్‌ఫోన్‌లు, నగదును లాక్కున్నారు. దాంతో సౌత్‌వెస్టు జోన్ పోలీసులు రంగంలోకి దిగి నిఘా పెట్టి రౌడీల ముఠాను పట్టుకున్నారు.

ఐపీఓ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో

రూ. 6.14 లక్షలు లూటీ

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఐపీఓలలో పెట్టుబడి పెడితే అధిక లాభాలు ఆర్జించవచ్చని ఆశ పెట్టిన సైబర్ నేరగాళ్లు నగరవాసి(58) నుంచి రూ. 6.14 లక్షలు కాజేశారు. నగరవాసిని వాట్సాప్‌లో సంప్రదించిన సైబర్ నేరగాళ్లు ఐపీఓలలో పెట్టుబడులు పెడితే తక్కువ సమయంలోనే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించారు. ఇలా పలు సంస్థల ఐపీఓలలో పెట్టుబడుల పేరుతో రూ. 6.14 లక్షలు పెట్టించారు. పెట్టిన పెట్టుబడికి లాభాలు వచ్చాయని చూపారు. లాభాలు తిరిగి పెట్టుబడిగా పెట్టాలని సైబర్ నేరగాళ్లు ఒత్తిడి చేశారు. తన డబ్బులు విత్‌డ్రా చేసుకునే అవకాశం లేకపోవడంతో బాధితుడు సైబర్ నేరగాళ్లను సంప్రదించాడు. ఖాతాలో ఉన్న డబ్బుల్లో 10 శాతం చెల్లిస్తేనే విత్‌డ్రాకు అవకాశం ఇస్తానని చెప్పడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

పేదోడి ఆకలి తీరేదెట్లా?

- అన్నపూర్ణ క్యాంటీన్‌లు నాడు కళకళ.. నేడు నిరుపయోగం
- తిరిగి ప్రారంభించాలని డిమాండ్

ఇళ్ల మధ్య ఉన్న కొన్ని అన్నపూర్ణ క్యాంటీన్లను వేరే ప్రాంతాలకు తరలించారు. కొన్నింటిని మూసేశారు. దీంతో రూ.5 భోజనంతో కడుపునింపుకునే స్థానిక కార్మికులు కడుపాకలితో పస్తులు ఉంటున్నారు.



చెత్తాచెదారంతో నిరుపయోగంగా ఉన్న యూసుఫ్‌గూడబస్తీ లేబర్ అడ్డా అన్నపూర్ణ క్యాంటీన్(నేడు)



కార్మికుల ఆకలి తీర్చిన అన్నపూర్ణ క్యాంటీన్(నాడు)(ఫైల్)

బోరబండ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్‌గూడ పోచమ్మ ఆలయం కేవీబీఆర్ స్టేడియం వద్ద, యూసుఫ్‌గూడబస్తీ లేబర్ అడ్డా, రెహ్మత్‌నగర్ మధురానగర్ పోలీస్‌స్టేషన్ సమీపంలో, బోరబండ సైట్-3 వెల్ఫేర్ కార్యాలయం వద్ద, మధురానగర్ స్టేట్ హోం సమీపంలో అన్నపూర్ణ క్యాంటీన్‌లను 2015లో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. రూ.5కే మధ్యాహ్నం భోజనం పెట్టేవారు. స్థానికుల అభ్యంతరాలతో కొన్నింటిని స్థల మార్పిడి చేశారు. ఇంకొన్నింటిని మూసేశారు. నాడు వందల మంది కార్మికులు, యాచకులు, బీద బిక్కి జనాల కడుపాకలి తీర్చిన అన్నపూర్ణ క్యాంటీన్‌లు నేడు పట్టించుకునే నాథుడు లేక నిరుపయోగంగా మారాయి. యూసుఫ్‌గూడ బస్తీ లేబర్ అడ్డా కేంద్రంగా దినసరి కార్మికుల ఆకలి తీర్చడం కోసం శ్రీనగర్‌కాలనీ వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన అన్నపూర్ణ క్యాంటీన్ భవనం నేడు శిథిలావస్థకు చేరుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మూసేసిన అన్నపూర్ణ క్యాంటీన్‌లను తెరవాలని, కొత్తవి ఏర్పాటు చేయాలని పలు పార్టీలు, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

అపార్ట్‌మెంట్ వాళ్లు తీయమన్నారు



గతంలో మేము భోజనం చేసేటప్పుడు పక్కన ఉన్న అపార్ట్‌మెంట్ వాళ్లు వచ్చి అన్నపూర్ణ క్యాంటీన్‌ను తీసేయాలని భోజనం వడ్డించే వాళ్లతో గొడవపడ్డారు. అధికారులూ వారికే వత్తాసు పలికారు. క్యాంటీన్‌ను మూసేయించారు.

\- వెంకటరమణ, తాపీమేస్త్రీ

రెండు కేంద్రాలు దగ్గర దగ్గర ఉన్నాయి

యూసుఫ్‌గూడబస్తీ, స్టేట్ హోం రూ.5 భోజన కేంద్రాలు దగ్గర దగ్గర ఉన్నాయి. కార్మికులు ఎక్కువగా రావడం లేదు. అన్నపూర్ణ క్యాంటీన్ నిర్వాహకులు తెచ్చిన భోజనం మిగులుతుంది. అందుకే తాత్కాలికంగా మూసేశాం.

\- కవిత, ఏఎంహెచ్ఓ

మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



లోటస్‌పాండ్‌లో మొక్కలు నాటుతున్న మేయర్ విజయలక్ష్మి



ఎర్రగడ్డలో మొక్కలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, తదితరులు

బంజారాహిల్స్/బోరబండ/బేగంపేట/ఎర్రగడ్డ/యూసుఫ్‌గూడ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ మొక్కల పెంపకంతోనే సాధ్యమవుతుందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా బంజారాహిల్స్ రోడ్డునంబర్.12 లోటస్‌పాండ్‌లో బుధవారం ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ చెరువులు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు జీహెచ్ఎంసీ ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజ్‌నగర్‌లో షెడ్డు తొలగింపు

రాజ్‌నగర్, మధురానగర్, సైట్-3లలో అధికారులతో కలిసి కార్పొరేటర్ బాబాఫసియుద్దీన్ పర్యటించారు. రాజ్‌నగర్‌లో ఓ వ్యాపారి రోడ్డుపైకి షెడ్డు నిర్మిస్తుండడం గమనించిన కార్పొరేటర్ టౌన్‌ప్లానింగ్, జీహెచ్ఎంసీ అధికారులను పిలిచి ఆ షెడ్డును తొలగించారు. కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ డాక్టర్ కవిత, సూపర్‌వైజర్ విజయ్‌కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ భరత్, టౌన్‌ప్లానింగ్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు కె.మహేష్‌గౌడ్, నరసింహ పాల్గొన్నారు.

ప్రజల సహకారం అవసరం

బేగంపేటలో జీహెచ్ఎంసీ పారిశుధ్య సిబ్బంది రోడ్డుపై చెత్త వేయకుండా శుభ్రం చేసి ముగ్గులు వేశారు. తాతాచారీకాలనీ గ్రౌండ్‌లో బేగంపేట సర్కిల్ డీసీ సమ్మయ్యతో కలిసి కార్పొరేటర్ టి.మహేశ్వరి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏఎంసీ ఆండాళ్, కృష్ణ, రాజు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ అన్నారు. ఎర్రగడ్డలోని బంజారానగర్‌లో జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన మొక్కలను సిబ్బందితో కలిసి ఆయన స్థానికులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూడల రవిగౌడ్, మాజీ అధ్యక్షుడు ఎర్ర కృష్ణకుమార్, నాయకులు మహ్మద్ మోసిన్ ఖురేషి, మహ్మద్ సర్దార్, శశికుమార్, హనుమంతు పాల్గొన్నారు. యూసుఫ్‌గూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో హెచ్ఎం పి.పరమేశ్వరమ్మ, ఎన్‌సీసీ అధికారి పి.ప్రభాకర్, ఇన్‌చార్జి నరసింహ, నాగరాజు, ఎన్‌సీసీ కేడెట్స్ పాల్గొన్నారు.

అవయవదానంతో ముగ్గురికి పునర్జన్మ

- ఈఎస్ఐసీ ఆస్పత్రిలో మొదటిసారి

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మొదటిసారి సనత్‌నగర్ ఈఎస్ఐసీ ఆస్పత్రిలో బ్రెయిన్ డెడ్ అయిన 45 ఏళ్ల వ్యక్తి అవయవదానంతో ముగ్గురి ప్రాణాలు కాపాడారు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి సేకరించిన అవయవాల్లో ఈఎస్ఐసీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో నాలుగేళ్లుగా డయాలసిస్ చికిత్స పొందుతున్న 50 ఏళ్ల మహిళకు కిడ్నీ అమర్చారు. ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మరో ఇద్దరికి కాలేయం, కిడ్నీ కేటాయించినట్లు వైద్యారోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. అవయవదానంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఇతరుల ప్రాణాలు రక్షించడంతో గణనీయమైన పురోగతిని సాధిస్తున్నామని, ఒక రోగి అవయవదానంతో ముగ్గురికి పునర్జన్మ లభించిందని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న మహిళ

- బీజేపీ జూబ్లీహిల్స్ అసెంబ్లీ కన్వీనర్ గంగరాజు

బంజారాహిల్స్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కాలనీ సంక్షేమ సంఘంలోసభ్యురాలినని చెప్పుకుంటూ ఓ మహిళ ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ సామాన్యులకు ఇబ్బందులు సృష్టిస్తుందని బీజేపీ జూబ్లీహిల్స్ అసెంబ్లీ కన్వీనర్ కుంభాల గంగరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మల్లారెడ్డి ఆరోపించారు. ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇప్పటికే పోలీసులు, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎల్లారెడ్డిగూడ నాగార్జుననగర్ కాలనీలోని బీజేపీ నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. సోమాజిగూడ డివిజన్ పంజాగుట్ట కాలనీలో ఓ మహిళ సంక్షేమ సంఘం పేరు చెప్పుకొని స్వలాభం కోసం అవసరం లేని చోట బారికేడ్లు, నో పార్కింగ్ బోర్డులు పెట్టి కాలనీవాసులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో నాయకులు శాంతికుమార్, ఉమేష్, అజయ్, యాదగిరి, నరేందర్‌యాదవ్ పాల్గొన్నారు.

11న మాదిగ సంఘాల రాష్ట్ర సదస్సు

పంజాగుట్ట, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మాదిగ సామాజిక వర్గానికి 12 శాతం రిజర్వేషన్ సాధించడం కోసం మాదిగలు పోరాటానికి సిద్ధం కావాలని మాజీ మంత్రి చంద్రశేఖర్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు పిడమర్తి రవి అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని మాజీ మంత్రి చంద్రశేఖర్ నివాసంలో మాదిగ సంఘాల సమావేశం జరిగింది. ఇందులో వివిధ అంశాలపై చర్చించారు. ఈ నెల 11న బంజారాహిల్స్‌లోని బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో సదస్సు నిర్వహించాలని తీర్మానించామని డాక్టర్ పిడమర్తి రవి తెలిపారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు గజ్జల కాంతం, భుదాల బాబురావు, గడ్డ యాదయ్య, మైస బొంకూరి సురేందర్, సన్నీ, చంద్రశేఖర్, ముత్యపాగ నరసింహారావు, వరప్రసాద్, సతీష్ మాదిగ, బి.వీరేందర్, బొర్లెల్లి సురేష్, మహేష్, మనోజ్, రాందాస్ పాల్గొన్నారు.

ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి

పంజాగుట్ట, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రత్యేక కమిషన్ వేసి జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని వక్తలు డిమాండ్ చేశారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్‌నేత ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి నేతకానిల అభిప్రాయ సేకరణ రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని నేతకాని కుల సంఘం చైర్మన్ ప్రొఫెసర్ జాడి ముసలయ్య అన్నారు. సంఘం నాయకుడు ముడిమడుగుల శంకర్ మాట్లాడుతూ నేతకాని సామాజిక వర్గాన్ని ఎస్సీ-డిలో చేర్చాలన్నారు. సమావేశంలో పలు కులసంఘాల రాష్ట్ర అధ్యక్షులు ఏసుకుని రాజమల్లు, దుర్గం రాజేష్, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్శనాల భువనచంద్ర, నాయకులు జాడి దేవేంద్రవరప్రసాద్, దీపక్ కుమార్, రత్నం, రాజేష్‌నేత, సాయికుమార్, కార్తీక్ పాల్గొన్నారు.



వాటర్‌వర్క్స్ మేనేజర్ సూర్యప్రకాష్‌తో కలిసి రెహ్మత్‌నగర్‌బస్తీల్లో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పర్యటించారు. స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు

\- యూసుఫ్‌గూడ, ఆంధ్రజ్యోతి

వీహెచ్‌పీ అధికార ప్రతినిధికి బెదిరింపులు

బంజారాహిల్స్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): విశ్వహిందూ పరిషత్(వీహెచ్‌పీ) అధికార ప్రతినిధిని చంపేస్తామంటూ అజ్ఞాత వ్యక్తులు ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. కోఠికి చెందిన ఆర్ఎస్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పగుడాకుల బాలస్వామి బుధవారం పనిమీద బంజారాహిల్స్‌లోని ఓ ప్రైవేట్ కార్యాలయానికి వచ్చారు. కొద్దిసేపటికి గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి మత మార్పిడిని ప్రోత్సహిస్తున్నావు.. నిన్ను చంపేస్తామని బెదిరించారు. బాలస్వామి పట్టించుకోకుండా ఫోన్ కట్ చేశాడు. అదే నంబర్ నుంచి 12 సార్లు కాల్స్ వచ్చాయి. బాలస్వామి సమాధానం ఇవ్వలేదు. మరో నంబర్‌తో ఫోన్ చేసి బెదిరించారు. బాలస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసు శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని

రూ.11.89 లక్షల మోసం

బంజారాహిల్స్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): పోలీసు శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి మహిళ వద్ద రూ.11.89 లక్షలు తీసుకొని మోసం చేసిన వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదైంది. బంజారాహిల్స్ రోడ్డునంబర్.10 ఇబ్రహీంనగర్‌కు చెందిన ఎస్.దుర్గాదేవి తన సోదరితో కలిసి శ్రీనగర్‌కాలనీ హెచ్‌పీ గ్యాస్ కంపెనీలో బుకింగ్ సిబ్బందిగా పనిచేస్తున్నారు. జనవరిలో కిరణ్‌కుమార్ అనే వ్యక్తి వచ్చి తాను పోలీసు శాఖలో ఉన్నతాధికారిగా పనిచేస్తున్నట్లు పరిచయం చేసుకున్నాడు. కొన్నిరోజుల తర్వాత ఉద్యోగాలు పెట్టిస్తానని చెప్పడంతో దుర్గాదేవి తన సోదరుడికి కావాలని చెప్పింది. దీంతో కిరణ్‌కుమార్ సూచన మేరకు గూగుల్ పే ద్వారా రూ.52 వేలు అతడికి పంపించింది. ఇంకా కావాలని కోరగా మరో రూ.11.32 లక్షలు పంపించింది. ఉద్యోగం రాలేదు. కిరణ్‌ను నిలదీయగా మూడు నెలల్లో డబ్బు తిరిగి ఇచ్చేస్తానని బాండ్ రాసి ఇచ్చాడు. డబ్బు తిరిగి ఇవ్వకపోగా ముఖం చాటేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మాగంటి

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే మాగంటి

బంజారాహిల్స్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. శ్రీనగర్‌కాలనీ ఇమాంగూడకు చెందిన ఆరుగురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అప్పు ఖాన్, మధు యాదవ్, అవినాష్, బాబు, మోహన్, జహీర్, ఖలీం, చిన్న, అంబికా, రాణి, సోని తదితరులు పాల్గొన్నారు.

పరమాత్ముని సందేశం పుస్తకావిష్కరణ



పరమాత్ముని సందేశం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న శాంతా బయోటెక్ చైర్మన్ డాక్టర్ కేఐ వరప్రసాద్‌రెడ్డి

బంజారాహిల్స్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక రచయిత ప్రదీప్ ముఖర్జీ రచించిన మెసేజ్ ఫ్రమ్ గాడ్ తెలుగు అనువాదం పరమాత్ముని సందేశం పుస్తకాన్ని జూబ్లీహిల్స్ శాంతా బయోటెక్ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ కేఐ వరప్రసాద్‌రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో కూడిన పుస్తకాలు చదవడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఇలాంటి పుస్తకాలు మరిన్ని రచించాల్సిన అవసరం ఉందన్నారు. రచయిత మాట్లాడుతూ మతపరమైన సిద్ధాంత, జనన మరణ చక్రమం నుంచి ఆత్మలకు విముక్తి వంటి అంశాలతో పాటు హీలింగ్ గురించి కూడా ఈ పుస్తకం చెబుతుందన్నారు.



నిమ్స్‌లో రిటైర్ అయిన ఉద్యోగులను సత్కరిస్తున్న సిబ్బంది

నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సనత్‌నగర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): పంజాగుట్టలోని నిమ్స్ ఆస్పత్రిలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూనియన్ అధ్యక్షుడు ఎం.వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం జరిగింది. పదవీ విరమణ పొందిన నలుగురు కార్మికులకు వేతనాల నుంచి కట్ చేసిన డబ్బులను ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నిమ్స్ యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్ నేతలు నరసింహ, వెంకటేష్, శ్రీను, రాజయ్య, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు



చేనేత దినోత్సవం సందర్భంగా వాక్ నిర్వహిస్తున్న మహిళలు, ప్రముఖులు

చేనేత దినోత్సవం సందర్భంగా అవగాహన వాక్

ఖైరతాబాద్/ఎర్రగడ్డ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పీవీ నర్సింహారావు మార్గంలోని పీపుల్స్ ప్లాజా నుంచి ఐమాక్స్ పక్కనున్న హెచ్ఎండీఏ మైదానం వరకు బుధవారం అవగాహన వాక్ నిర్వహించారు. ఇందులో చేనేత, జౌళి పరిశ్రమ విభాగం అధికారులు, సిబ్బందితో పాటు పలువురు మహిళలు చేనేత వస్త్ర కళాకారులను ఆదరించి చేనేత వస్త్రాలను ఆదరించాలని, నేతన్నల ఆత్మహత్యలను ఆపాలని కోరుతూ బ్యానర్లను ప్రదర్శించారు. అనంతరం పీపుల్స్‌ప్లాజాలో ప్రారంభమైన చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

చేతి సంచులను వాడాలి

ప్లాస్టిక్ వాడకంతో పరిసరాలన్నీ కలుషితంగా మారుతున్నాయని, కాలుష్య రహిత సమాజ నిర్మాణం కోసం చేతి సంచులను వాడాలని లయన్స్ క్లబ్ సభ్యులు ఓబుల్‌రెడ్డి, కోటిరెడ్డి పిలుపునిచ్చారు. ఎర్రగడ్డలోని మానసిక ఆస్పత్రిలో రోగుల బంధువులకు వారు చేతి సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు అమరేందర్‌రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

9న డాన్‌బాస్కో జాబ్‌మేళా

సనత్‌నగర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): డాన్‌బాస్కో, దిశ, జెనెక్స్ సొల్యూషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 9న జాబ్‌మేళా నిర్వహించనున్నారు. ఎర్రగడ్డ రైతుబజార్‌కు ఎదురుగా ఉన్న సెంట్‌థెరిస్సా చర్చిలో ఉదయం 10 గంటల నుంచి నిర్వహించే జాబ్‌మేళాకు పలు సంస్థల ప్రతినిధులు హాజరవుతారని, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకుడు ఐనవాజ్ సూచించారు.

విరిసిన బ్రహ్మకమలం



బ్రహ్మ కమలంతో వీణమాధురి

ఖైరతాబాద్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్‌లో బుధవారం రాత్రి బ్రహ్మకమలం విరబూసింది. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ చైర్మన్ సింగరి రాజ్‌కుమార్ ఇంట్లో రాత్రి 10.30 గంటల సమయంలో తమ ఇంట్లో ఉన్న మొక్కకు బ్రహ్మ కమలం విరుచుకోవడంతో కుటుంబసభ్యులు పూజలు చేశారు. వారు ఆనందం వ్యక్తం చేశారు.



ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | ఎం.డి. రఫీక్ : 99854 00084, జి.అంజయ్య: 9985921364

నగరంలో-నేడు

- బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడిని ఖండిద్దాం.. హిందువులకు బాసటగా నిలబడుదాం.. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మధ్యాహ్నం 1 గంటలకు సమావేశం
- వయనాడ్ - ఉత్తరాఖండ్ - హెచ్‌పీ - హైదరాబాద్‌లో ప్రకృతి విపత్తులు..? మ్యాన్‌మేడ్ ఫెల్యూయర్స్..? అనే అంశాలపై జనవిజ్ఞాన వేదిక స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రౌండ్ టేబుల్ సమావేశం
- తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, జువెనైల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో హైకోర్టు సీ బ్లాక్ ఆవరణలో ఉదయం 10 గంటలకు హ్యాండ్లూమ్ ఆర్టికల్స్ స్టాల్స్ ప్రారంభించనున్న హైకోర్టు జస్టిస్ సుజయ్ పాల్, తదితరులు



సమావేశంలో మాట్లాడుతున్న టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూకీ

ప్రమాదకరమైన కేబుళ్లను తొలగించండి

- గుట్టలుగా ఉన్న కేబుల్స్‌తో వంగిపోతున్న స్తంభాలు
- టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూకీ

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో ప్రధాన రహదారుల పక్కన విద్యుత్ స్తంభాలపై ప్రమాదకరంగా గుట్టలుగా ఉన్న కేబుళ్లను వారంలో, ఇతర రహదారుల్లో ఉన్న వాటిని రెండు వారాల్లో తొలగించాలని కేబుల్ ఆపరేటర్లను దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ ముషారఫ్ ఫరూకీ ఆదేశించారు. ఖైరతాబాద్‌లోని టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో బుధవారం కేబుల్ ఆపరేటర్స్, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ సంస్థల ప్రతినిధులు, కేబుల్ అసోసియేషన్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ స్తంభాలపై నిబంధనల ప్రకారం కేబుళ్ల ఏర్పాటు చేసుకోవాలని ఆపరేటర్లకు సూచించారు. కరెంట్ స్తంభాలపై సామర్థ్యానికి మించి కేబుల్స్ తీగల బండిల్స్ పలు రకాల టెలీకాం పరికరాలను వేలాడదీయడంతో స్తంభాలు వంగిపోతున్నాయన్నారు. కేబుల్స్ చిందరవందరగా రోడ్లపైకి వేలాడుతూ ఫుట్‌పాత్‌లపై పడుతుండటంతో పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. సెక్షన్ల వారీగా పనిచేయని కేబుళ్లను తొలగించేందుకు క్షేత్రస్థాయి అధికారులతో కేబుల్ ఆపరేటర్స్, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లతో సమావేశాలు నిర్వహించి తీగలు తొలగించే దిశగా చర్యలు తీసుకోవాలని సీఎండీ ఉన్నతాధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డైరెక్టర్ కె.రాములు, సుధారాణి, జోనల్ చీఫ్ ఇంజనీర్లు కె.సాయిబాబా, నరసింహస్వామి, పి.ఆనంద్, భిక్షపతి, సీజీఎం నారాయణ, కేబుల్ సంఘాల నాయకులు, ఇంటర్నెట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి
కవితా పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

బర్కత్‌పుర, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు అల్వాల బాల్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా జాతీయ స్థాయి కవితా పోటీల నిర్వహణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నవభారత నిర్మాణ సంఘం అధ్యక్షుడు సూరేపల్లి రవికుమార్ తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు వివిధ రాష్ట్రాలలో ఉన్న తెలుగు ప్రజలు ఈ కవితా పోటీలలో పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు. ఈ పోటీలకు పంపించే కవిత 20 నుంచి 25 వరసలు మాత్రమే ఉండాలని, తుది నిర్ణయం న్యాయనిర్ణేతలదేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కవితా పోటీలలో విజేతలకు ప్రథమ బహుమతి రూ.2,116, ద్వితీయ బహుమతి రూ.1,616, తృతీయ బహుమతి రూ.1,116, ప్రోత్సాహక బహుమతుల కింద రూ.516 నగదు ప్రదానం చేయనున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ కవితలను ఈ నెల 20వ తేదీలోపు వాట్సాప్ నంబర్ 6303732862కు పంపించాలని పేర్కొన్నారు.

10, 11 తేదీల్లో జేఎన్‌టీయూ క్యాంపస్‌లో
మెగా జాబ్‌మేళా

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్, జేఎన్‌టీయూ, నిపుణ హ్యూమన్ డెవలప్‌మెంట్ సొసైటీ, హెచ్ఆర్ కో ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు పరవస్తు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. జేఎన్‌టీయూ క్యాంపస్‌లో ఈనెల 10, 11 తేదీల్లో నిర్వహించే ఈ జాబ్ మేళాలో ఐటీ, ఫార్మా, ఐటీఈఎస్, మేనేజ్‌మెంట్, బ్యాంకింగ్, ఎఫ్ఎంసీజీ, రిటైల్ రంగాలకు చెందిన 100కు పైగా సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయని అన్నారు. ఈ జాబ్‌మేళాలో 10 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చే అవకాశముందన్నారు. కనీసం 10వ తరగతి నుంచి డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారు ఇందులో ఉచితంగా పాల్గొనవచ్చని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.

పిల్లల పోషకాహారంలో మార్పులు అవసరం

- యూనిసెఫ్ ప్రతినిధి డాక్టర్ జెలాలెమ్ టాఫెసర్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): రెండేళ్లలోపు చిన్నారులకు అందించే పోషకాహార పద్ధతుల్లో మరిన్ని మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని యూనిసెఫ్ ప్రతినిధి డాక్టర్ జెలాలెమ్ టాఫెసర్ అన్నారు. యూనిసెఫ్, సీఎస్‌బీసీ(సెంటర్ ఫర్ సోషల్ అండ్ బిహేవియరల్ చేంజ్) సంయుక్తంగా హెచ్‌సీయూలో బుధవారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. చిన్నారులకు మంచి పోషకాహారాన్ని అలవాటు చేయడం, వారి జుట్టు దువ్వడం, స్నానం చేయడం వంటి ప్రవర్తనల్లో చేయాల్సిన మార్పులను రూపకల్పన చేసేందుకు ఈ వర్క్‌షాప్ ఎంతగానో దోహదపడిందని అన్నారు. వర్క్‌షాప్‌లో యూనిసెఫ్ ప్రతినిధులతో పాటు తెలంగాణ రాష్ట్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ అధికారులు, పోషకాహార నిపుణులు, క్షేత్ర పరిశోధకులు పాల్గొని పరిపూర్ణమైన ఆహార పద్ధతులను ప్రోత్సహించడానికి వ్యూహాలను రూపొందించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఆదిలాబాద్, కామారెడ్డి, గద్వాల జిల్లాల్లో చేసిన క్షేత్ర పరిశోధనల్లో వెలుగుచూసిన అంశాలపై విస్తృతంగా చర్చించామని ఆయన తెలిపారు. వర్క్‌షాప్‌లో ప్రొఫెసర్ వాసుకి బెలవాడి, ఉషా రామన్, డాక్టర్ రవికాంత్, ఆదిత్య లోమాస్ సీమా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

20 ఏళ్లకే దారిదోపిడీలు, రౌడీషీట్

- ఐదుగురి అరెస్టు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): 20 ఏళ్లకే దొంగతనాలు, దారిదోపిడీలకు పాల్పడుతూ.. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఓ రౌడీషీటర్ సహా.. ఐదుగురిని సౌత్‌వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, కల్సుంపురా పోలీసులు కలిసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుదీంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. కామాటిపురాకు చెందిన చౌకత్ ఆకాశ్ 20 ఏళ్లకే హత్యకేసు, దారిదోపిడీ కేసులో అరెస్టయ్యాడు. దాంతో అతనిపై రౌడీషీట్ నమోదైంది. ఆ తర్వాత మరో నలుగురు స్నేహితులు పర్వా విశాల్‌సింగ్, బిరదారా కిషన్‌రావు రోహిత్, సకత్ జితేందర్, గున్నాల ప్రదీప్‌తో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. వారంతా 20 ఏళ్ల యువకులే. నగరంలో అర్ధరాత్రి తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి కత్తులతో బెదిరించి దారిదోపిడీలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో అర్ధరాత్రి స్నేహితునితో కలిసి వెళ్తున్న డెలివరీ బాయ్‌ని అడ్డగించి కత్తులతో బెదిరించి, గాయపరిచి వారి నుంచి సెల్‌ఫోన్‌లు, నగదును లాక్కున్నారు. దాంతో సౌత్‌వెస్టు జోన్ పోలీసులు రంగంలోకి దిగి నిఘా పెట్టి రౌడీల ముఠాను పట్టుకున్నారు.

ఐపీఓ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో
రూ. 6.14 లక్షలు లూటీ

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఐపీఓలలో పెట్టుబడి పెడితే అధిక లాభాలు ఆర్జించవచ్చని ఆశ పెట్టిన సైబర్ నేరగాళ్లు నగరవాసి(58) నుంచి రూ. 6.14 లక్షలు కాజేశారు. నగరవాసిని వాట్సాప్‌లో సంప్రదించిన సైబర్ నేరగాళ్లు ఐపీఓలో పెట్టుబడులు పెడితే తక్కువ సమయంలోనే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించారు. ఇలా పలు సంస్థల ఐపీఓలలో పెట్టుబడుల పేరుతో రూ. 6.14 లక్షలు పెట్టించారు. పెట్టిన పెట్టుబడికి లాభాలు వచ్చాయని చూపారు. లాభాలు తిరిగి పెట్టుబడిగా పెట్టాలని సైబర్ నేరగాళ్లు ఒత్తిడి చేశారు. తన డబ్బులు విత్‌డ్రా చేసుకునే అవకాశం లేకపోవడంతో బాధితుడు సైబర్ నేరగాళ్లను సంప్రదించాడు. ఖాతాలో ఉన్న డబ్బులో 10 శాతం చెల్లిస్తేనే విత్‌డ్రాకు అవకాశం ఇస్తానని చెప్పడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

పర్యావరణ పరిరక్షణను బాధ్యతగా తీసుకోవాలి

- లేక్స్ అదనపు కమిషనర్ శివకుమార్

రాంగోపాల్‌పేట్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : పరిసరాల శుభ్రతకు, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని జీహెచ్ఎంసీ లేక్స్ అదనపు కమిషనర్ శివకుమార్ పిలుపునిచ్చారు. ఈస్ట్ మారేడుపల్లిలోని పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి బుధవారం హుస్సేన్‌సాగర్ సెయిలింగ్ అనెక్సి సమీపంలో ఆయన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జీహెచ్ఎంసీ స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ఈనెల 9 వరకు నిర్వహిస్తుందని, అందులో భాగంగా చెరువుల ప్రాంతాల్లో కలుషితాలను నివారించేందుకు చెరువుల పరిసర ప్రాంతాల్లో వేసిన వ్యర్థాలను తొలగించి శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. హుస్సేన్‌సాగరే కాకుండా నగరం చుట్టుపక్కల 185 చెరువులలో కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఆయా చెరువులలోకి నీరు వచ్చిపోయే మార్గాల్లో కలుషిత వ్యర్థాలను తొలగిస్తున్నామని వివరించారు. లేక్ ఫౌండేషన్ కమిటీలన్నింటినీ భాగస్వాములను చేస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళుతూ, వారిలో మరింత అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఏఈలు శ్యాంసుందర్, అరుణకుమారి, ఎస్‌పి శంకర్‌రావు, ఎస్ఎస్ఈ ఇంజనీర్ సుధీర్‌లతో పాటు ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.



ఎన్‌సీసీ విద్యార్థులతో లేక్స్ అదనపు కమిషనర్ శివకుమార్

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

పద్మారావునగర్ : డెంగీ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే మన పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీతాఫల్‌మండి క్లష్టర్ ఎస్‌పీహెచ్ఓ డాక్టర్ సక్కుబాయి తెలిపారు. డెంగి, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతూ..ప్రజలు వైరల్ ఫీవర్ వంటి వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా బోయగూడలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర(గాంధీ) వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం ఐడీహెచ్ కాలనీలో ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం..

పద్మారావునగర్ : పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని వాటర్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నవీన్ తెలియజేశారు. సంస్థ ప్రతినిధులు బుధవారం బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధి హమాల్‌బస్తీలోని అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంస్థ వాటర్, శానిటేషన్, హైజీన్ వంటి వసతులు, సేవలకు సంబంధించిన వాటిపై సంస్థ పనిచేస్తుందని, కేంద్రంలోని సమస్యలను పరిశీలించామని, కేంద్రంలో మురికినీటి పైపులైను, టాయిలెట్స్‌చిన్నారుల హాండ్ వాషింగ్ వంటి వాటికి మరమ్మతులను,నిర్మాణాలను చేస్తామని, సాధ్యమైనంత త్వరలో పనులను మొదలుపెడతామని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నవీన్, జ్యోతి, వైద్యాధికారి రాజకుమార్, శుభాష్, అంగన్‌వాడి టీచర్ కుల్సుం,హెల్పర్ భాగ్యమ్మ పాల్గొన్నారు.



స్వచ్ఛదనం-పచ్చదనం అవగాహన ర్యాలీలో కార్పొరేటర్, జీహెచ్ఎంసీ అధికారులు

మద్యం మత్తులో న్యూసెన్స్.. వ్యక్తికి నాలుగురోజులు జైలు



ఇంఫాన్ట్ టోనీ

బౌద్ధనగర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మద్యంమత్తులో బహిరంగంగా న్యూసెన్స్ చేసిన వ్యక్తికి నాలుగురోజులు జైలుశిక్ష పడిన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్సై బాలరాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. హమాలీబస్తీకి చెందిన ఇంఫాన్ట్ టోనీ(33) సోమవారం రాత్రి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ న్యూసెన్స్ చేశాడు. స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు టోనీపై ఈ-పెట్టి కేసును నమోదు చేసి బుధవారం సికింద్రాబాద్‌లోని 15వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కె.రవిశంకర్ ముందు హాజరుపర్చారు. నిందితుడికి నాలుగురోజులు జైలుశిక్ష విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారు. కోర్టు ఆదేశాల మేరకు నిందితుడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు.

డెలివరీ చార్జి పేరుతో మోసాలు

రెజిమెంటల్‌బజార్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): రెస్టారెంట్లు, హోటల్స్ టార్గెట్‌గా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారు. మీకు ప్రముఖ శీతలపానీయాల కంపెనీ నుంచి ఫ్రిడ్జ్ వచ్చింది, డెలివరీ చార్జి పంపండి ఫ్రిడ్జ్ డెలివరీ చేస్తామంటు నమ్మించి బురిడీకొట్టిస్తున్నారు. బుధవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న ఓ హోటల్ యాజమానికి ఇదే తరహాలో కాల్ చేసి మోసం చేశారు. హోటల్ యాజమానికి కాల్ చేసిన వ్యక్తి రెస్టారెంట్ పేరు వివరాలు చెప్పి మీకు పెప్సీ కంపెనీ నుంచి ఫ్రిడ్జ్ వచ్చింది వెయ్యి రూపాయలు డెలివరీ చార్జీలు పంపిస్తే ఫ్రిడ్జ్ తీసుకోస్తామని కోరాడు. అనుమానించిన యాజమాని నిరాకరించడంతో రూ.500 గూగుల్ పే చేయండి మిగతా రూ.500 డెలివరీ చేసిన తరువాత తీసుకుంటామని గూగుల్ పే నంబర్ 9885419122 చెప్పి ప్రసాద్ అజ్మీర పేరు వస్తుందని చెప్పాడు. గూగుల్ పేలో సదరు వ్యక్తి చెప్పిన వ్యక్తి పేరు రావడంతో నమ్మిన యజమాని డబ్బులు పంపించాడు. తరువాత ఫోన్ చేసిన 9703826344నెంబర్‌తో పాటు గూగుల్ పే రెండు నెంబర్లు స్విచ్చాఫ్ రావడంతో మోసపోయినట్లు యాజమాని గుర్తించాడు.

రైల్వే స్టేషన్‌లో వృద్ధుడి మృతి



వృద్ధుడి మృతదేహం

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): రైల్వే స్టేషన్‌లో అనారోగ్యంతో ఓ వృద్ధుడు మృత్యువాత పడ్డాడు. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ డేవిడ్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాం నెంబరు 3లో అనారోగ్యంతో 60 ఏళ్ల వృద్ధుడు చనిపోయి ఉన్నాడని సమాచారం రావడంతో ఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు వెంటనే మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి ఆచూకీ వివరాలు ఇంకా తెలియరాలేదని తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిస్తే వెంటనే 9440083160 నెంబరుకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.

గంజాయి అమ్ముతున్న ముగ్గురు యువకుల అరెస్ట్

- 580 గ్రాముల సరుకు స్వాధీనం

బౌద్ధనగర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): గంజాయి అమ్ముతున్న ముగ్గురు యువకులను వారాసిగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ రమేష్‌గౌడ్, అడ్మిన్ ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. వారాసిగూడకు చెందిన ఆటోడ్రైవర్ మహ్మద్ నదీమ్ అలియాస్ నదీమ్‌భా(24), చాంద్రాయణగుట్ట బండ్లగూడకు చెందిన మహ్మద్ అల్తాఫ అలియాస్ దాదా(24) అంబర్‌నగర్ పటేల్‌నగర్‌కు చెందిన ముండా సురేష్ అలియాస్ లడ్డూ(20) ముగ్గురు యువకులు మంగళవారం సాయంత్రం ద్విచక్రవాహనంలో 580గ్రాముల గంజాయిను పెట్టుకుని బౌద్ధనగర్ జామైఉస్మానియా వద్ద ఓ ఫంక్షన్‌హాలు వద్ద గంజాయి అమ్మటానికి నిల్చున్నారు. విశ్వసనీయ సమాచారమందుకున్న పోలీసులు ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకుని తనిఖీలు నిర్వహించగా ద్విచక్ర వాహనంలో గంజాయి కనిపించింది. ముగ్గురు యువకులపై నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్స్ యాక్ట్ కింద కేసును నమోదు చేసి మంగళవారం రాత్రి అరెస్ట్ చేసి బుధవారం రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి గంజాయితోపాటు ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

విద్యుద్ఘాతంతో కార్మికుడి మృతి

సైదాబాద్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ పనులు చేస్తుండగా ఇనుప రాడ్‌కు విద్యుత్ తీగలు తగిలి కార్మికుడు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన న్యూసైదాబాద్ కాలనీలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన అల్లాఉద్దీన్(35) కుటుంబంతో నగరానికి వలస వచ్చి కిషన్‌బాగ్‌లో నివాసముంటూ భవన నిర్మాణ కార్మికుడిగా జీవనం సాగిస్తున్నాడు. బుధవారం సాయంత్రం న్యూసైదాబాద్ కాలనీలో భవన నిర్మాణ పనుల్లో భాగంగా ఇనుప రాడ్‌ను తీసుకుని వెళ్తుండగా ప్రమాదవశాత్తు అది విద్యుత్ తీగలకు తగిలింది. దీంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సైదాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



బాధితుడి కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

బాధిత కుటుంబానికి ఎల్ఓసీ పత్రం అందజేత

మారేడుపల్లి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మోండా డివిజన్ గ్యాస్‌మండికి చెందిన వినయ్‌కుమార్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. చికిత్స కోసం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన లక్ష రూపాయల ఆర్థిక సహాయం (ఎల్ఓసీ) పత్రాన్ని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వెస్ట్ మారేడుపల్లిలోని తన కార్యాలయంలో బుధవారం వినయ్ కుటుంబ సభ్యులకు అందజేశారు.



నూతన తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మీసేవా అసోసియేషన్ సభ్యులు

తహసీల్దార్‌కు అభినందనలు

అడ్డగుట్ట, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మారేడుపల్లి రెవెన్యూ తహసీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన భీమయ్యగౌడ్‌ను బుధవారం మారేడుపల్లి మండల పరిధిలో ఉన్న మీసేవా సెంటర్ల అసోసియేషన్ సభ్యులు, ఇన్‌చార్జిలు సంతోష్, దేవేందర్, విజయ్, కుమార్, పవన్, వాణిలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ రెవెన్యూ కార్యాలయంలో కుల, ఆదాయ నివాస సర్టిఫికెట్ల కోసం వచ్చే లబ్ధిదారులను ఇబ్బంది పెట్టకుండా మీసేవలో చేసుకున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు రెవెన్యూ కార్యాలయంలో అప్పగించాలని తహసీల్దార్ సూచించారు.



బొల్లారం ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌కు సత్కారం

తిరుమలగిరి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): బోనాల వేడుకలు ప్రశాంతంగా ముగిసిన నేపథ్యంలో బొల్లారం పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌ను టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నరసింహన్ బుధవారం ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. జీ.వీ.బాల్‌రాజ్ పాల్గొన్నారు.

రూ.5 కోట్లు అప్పు ఇస్తామని ఆశపెట్టి టోకరా

- రూ.60 లక్షలతో పరారీ
- 24 గంటల్లో నిందితుల అరెస్ట్ చేసిన నల్లగొండ జిల్లా పోలీసులు

మిర్యాలగూడ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): అప్పు ఇస్తామని చెప్పి ఓ ముఠా రూ.60 లక్షలను దోచేసింది. బాధితుడి ఫిర్యాదు మేరకు 24 గంటల్లోనే నల్లగొండ జిల్లా పోలీసులు నిందితులను పట్టుకుని డబ్బు రికవరీ చేశారు. బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ శరత్‌చంద్ర పవార్ కేసు వివరాలు వెల్లడించారు. హైదరాబాద్‌లోని చందానగర్‌కు చెందిన మహ్మద్ అబ్దుల్‌సమీర్ నిజామాబాద్‌లో రియల్‌ఎస్టేట్ వ్యాపా రం చేస్తున్నాడు. కొత్త వెంచర్‌కు డబ్బు కోసం శ్రీకాంత్ అనే మధ్యవర్తి ద్వారా నల్లగొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన కండెల గణేష్, కండెల మల్లికార్జున్‌ను సంప్రదించాడు. సమీర్‌కు అప్పుగా రూ.5 కోట్లు ఇవ్వడానికి వారు అంగీకరించి జూలై 31న రూ.90 లక్షలు ఇవ్వారు. సమీర్ నుంచి ఇంటి దస్తావేజులు, ప్రామిసరీ నోట్లు, బ్లాంక్ చెక్కులు తీసుకున్నారు. మిగతా డబ్బు కావాలంటే తాము ఇచ్చిన రూ.90 లక్షలు, అప్పు ఇవ్వబోయే రూ.5కోట్లకు వడ్డీగా రూ.60 లక్షలు ముందస్తుగా తీసుకుని ఈ నెల 5వ తేదీన మిర్యాలగూడకు రావాలని చెప్పారు. మరో ఇరువురు రియల్ ఎస్టేట్ వ్యాపారులను వెంట తీసుకుని సమీర్ వారి చెప్పినట్లుగానే రూ.కోటిన్నర నగదుతో అక్కడకు వెళ్లాడు. గణేష్, మల్లికార్జున్‌లు ఇంతకు ముందు ఇచ్చిన రూ.90 లక్షలు తీసుకొని చెక్కులు, ప్రామిసరీ నోట్లు, ఇంటి డాక్యుమెంట్లు సమీర్‌కు ఇచ్చేశారు. అనంతరం సమీర్ రూ.5 కోట్ల అప్పు గురించి గణేష్, మల్లికార్జున్‌లను అడగ్గా వడ్డీ డబ్బులు తెచ్చారా అని వారు ప్రశ్నించారు. దీంతో సమీర్ తన వెంట తెచ్చిన బ్యాగును తెరిచి రూ.60 లక్షలను చూపించబోయాడు. దీంతో గణేష్, మల్లికార్జున్‌తో పాటు మరో ఇద్దరు విజయ్, రాజు కలిసి సమీర్ అతడి స్నేహితులపై దాడి చేసి నగదు ఉన్న బ్యాగును తీసుకుని పరారయ్యారు. జరిగిన మోసాన్ని గ్రహించి సమీర్ అతడి స్నేహితులు నిందితులను వెంబడించే ప్రయత్నం చేయగా, గణేష్, మల్లికార్జున్ ముఠాకు చెందిన అనుపమ, వీరమ్మ, గంగమ్మతో మరికొందరు వారిపై దాడి చేసి పారిపోయారు. ఈ మోసంపై సమీర్ అదేరోజు రాత్రి వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన పోలీసులు డీఎస్పీ రాజశేఖర రాజు ఆదేశాల మేరకు వన్‌టౌన్, టౌటౌన్ సీఐలు సుధాకర్, నాగార్జున ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. బుధవారం ఉదయం నిందితుల్లో కొందరైన అనుపమ, వీరమ్మ, గంగమ్మను పట్టుకుని వారి నుంచి రూ.60 లక్షల నగదు, డబ్బు లెక్కింపు యంత్రం, యాపిల్, రెడ్‌మీ స్మార్ట్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మిగతా నిందితులు మిర్యాలగూడకు చెందిన కండెల గణేష్, మల్లికార్జున్‌లు హైదరాబాద్‌కు చెందిన విజయ్, రాజు, వీరన్న, గంగమ్మ పరారీలో ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. పట్టుబడిన నిందితులపై గతంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఎల్‌బీనగర్ పోలీస్‌స్టేషన్‌లో పలుకేసులు నమోదైనట్లు తెలిపారు. 24 గంటల్లో కేసును ఛేదించిన డీఎస్పీ, సీఐలను ఎస్పీ అభినందించారు.



మధురానగర్‌కాలనీ పార్కులో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ సామల హేమ తదితరులు

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

- కార్పొరేటర్ సామల హేమ

బౌద్ధనగర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం మధురానగర్‌కాలనీ పార్కులో కాలనీవాసులతో కలిసి కార్పొరేటర్ మొక్కలను నాటారు. వనమహోత్సవంలో భాగంగా ప్రతి పార్కులో మొక్కలు నాటుతున్నామని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్, నాయకులు శైలేందర్, మహేశ్, ప్రకాశ్, జాకీర్, లక్ష్మీ, సరోజిని, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బ్రాహ్మణబస్తీలో చేపట్టిన రోడ్డు ప్యాచ్‌వర్క్ పనులను అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు.

ప్రజారవాణాతో కాలుష్యం తగ్గుదల

- జోన్ కార్యదర్శి అజయ్‌బాబు

చిలకలగూడ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): నగరంలో ట్రాఫిక్, కాలుష్య సమస్యల పరిష్కారానికి ప్రజారవాణ పెంచాలని అవగాహన కల్పిస్తూ చిలకలగూడ గాంధీ విగ్రహం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో కరపత్రాలు పంచి, సంతకాల సేకరణ చేస్తు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం, సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి అజయ్‌బాబు మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ వేగంగా విస్తరిస్తున్నప్పటికీ అదే స్థాయిలో మౌలిక వసతుల కల్పన జరగడంలేదని తెలిపారు. ప్రజా రవాణలో భాగంగా ఆర్‌టీసీ బస్సులు నడపడంలేదని, ఎం.ఎం.టి.ఎస్. లోకల్ రైళ్లు పెంచాలని ప్రజారవాణతో కాలుష్యం తగ్గుతుందని తెలిపారు. రేతిఫైల్ బస్టాపు నుంచి చిలకలగూడ, మెట్టుగూడ మీదుగా చెంగిచర్ల బస్సులు తక్కువగా వున్నాయని, ఈసీఐఎల్ తదితర ప్రాంతాలకి వెళ్లటానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులకి గురవుతున్నారని తెలిపారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వారం రోజులుగా సంతకాల సేకరణ, కరపత్రాల పంపిణీ కార్యక్రమాలు చేపట్టామని, గురువారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్, బస్ భవన్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజలు భారీగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఆరు మల్లేష్, బి.మధు, సూర్యప్రసాద్, లక్ష్మీ, భీమమ్మ, మధు రేణుక, సుజాత తదితరులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ఠాపన ప్రారంభ పూజా కార్యక్రమంలో నిర్వాహకులు, వేదపండితులు

నూతన విగ్రహ ప్రతిష్ఠాపన

పద్మారావునగర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధి న్యూబోయగూడలో ఏడుపాయల కనకదుర్గమ్మ నూతన విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకొని 7వ తేదీ బుధవారం ఉదయం నుంచి 9వ తేదీ శుక్రవారం వరకు మూడు రోజుల పాటు విశేష పూజా, హోమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వాయుపుత్ర యువసేన అసోసియేషన్ ప్రతినిధులు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం గోపూజ, వేదపారాయణ స్వస్తి, యాగశాలకు తోరణ బంధనం, కలశ తీర్థం తెచ్చుట, గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, పంచగవ్య ప్రాశన, యాగశాల ప్రవేశము, దీక్షాధారణ, అఖండ స్థాపన, అంకురార్పణం, ప్రధాన కలశ స్థాపన, శోడశ స్తంభ పూజ, ధ్వజపతాక ఆవిష్కరణ వంటి విశిష్ట పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు.

కంటోన్మెంట్ అభివృద్ధిపై ప్రభుత్వం నిర్లక్ష్యం

- నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ

సికింద్రాబాద్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ విమర్శించారు. బుధవారం బోయినపల్లి, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, చిన్నతోకట్ట, సంజీవయ్యనగర్‌లలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాలకు కేటాయిస్తున్నట్టుగానే కంటోన్మెంట్‌కు కూడా రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడంలేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిధులు, కంటోన్మెంట్ బోర్డు నిధులతో మాత్రమే స్థానికంగా అభివృద్ధి జరుగుతున్నదని పేర్కొన్నారు. బి.ఎన్.శ్రీనివాస్, అరుణ్, శంకర్, సంతోష్‌కుమార్, ఏకాంబరం, అశోక్, యాదగిరి, సిద్ధార్థ్ పాల్గొన్నారు.

సీపీఐ విరాళాల సేకరణ

చిలకలగూడ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరద బాధితుల సహాయార్థం సీపీఐ విరాళాల సేకరణ చేపట్టింది. బుధవారం చిలకలగూడ, గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన విరాళాల సేకరణలో సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వయనాడ్ ప్రకృతి విధ్వంసాన్ని జాతీయ విపత్తుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని, విపత్తులో నష్టపోయినవారికి అవసరమైన సహాయం చేయడంలో మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని పేర్కొన్నారు. వయనాడ్‌లో సీపీఐ కార్యకర్తలు రాత్రి, పగలు లెక్కచేయకుండా సహాయ, చర్యలు చేపడుతున్నారని, ప్రజలు అవసరమైన సహాయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కొమురెల్లి బాబు, సోమయ్య, గౌరీ నాగరాజు, రవి, యాకయ్య, అశ్విన్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | ఎం.డి. రఫీక్ : 99854 00084, జి.అంజయ్య: 9985921364